

# జర్మనీ వర్సిటీలతో జేఎన్‌టీయూహెచ్ ఎంవోయూ

**కూకట్‌పల్లి, వెలుగు:** జేఎన్‌టీయూహెచ్ స్టూడెంట్స్‌కు ప్రపంచ స్థాయి విద్యనందించేందుకు వర్సిటీకి చెందిన ప్రతినిధులు జర్మనీలోని ప్రముఖ యూనివర్సిటీలను సందర్శిస్తున్నారు. జేఎన్‌టీయూహెచ్ వీసీ ప్రొఫెసర్ టి.కిషన్‌కుమార్‌రెడ్డి, రిజిస్ట్రార్ డాక్టర్ వెంకటేశ్వర్‌రావుల బృందం ఆదివారం జర్మనీలోని రాయుట్లింగెన్, యూనివర్సిటీ ఆఫ్ కాసెల్‌ను సందర్శించారు. ఇంటిగ్రేటెడ్ ఇంటర్నేషనల్ బీటెక్ అండ్ ఎంటెక్ కోర్సు కోసం రాయుట్లింగెన్ యూనివర్సిటీతో, డబుల్ డిగ్రీ మాస్టర్స్ ప్రోగ్రాం, స్టూడెంట్స్ ఎక్స్ఛేంజ్, జాయింట్ రీసెర్చ్ తదితర అంశాలపై యూనివర్సిటీ ఆఫ్ కాసెల్‌తో పరస్పర సహకారం కోసం నాలెడ్జ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎంవోయూలు కుదుర్చుకున్నారు. అనంతరం పరిశ్రమలు - విద్య అనుసంధానంలో భాగంగా మెర్సిడెస్ బెంజ్ పరిశ్రమను సందర్శించి.. అధ్యాపక శిక్షణ, పాఠ్య ప్రణాళికల్లో కొత్తదనం అంశాలపై చర్చించారు.

## జేఎన్‌టీయూ.. జర్మనీ మధ్య విద్యా భాగస్వామ్యం



జర్మనీలో ఒప్పందం చేసుకున్న వర్సిటీల ప్రతినిధులతో జేఎన్‌టీయూ వీసీ టీకేకే రెడ్డి, రిజిస్ట్రార్ కేవీఆర్

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూ, జర్మనీ వర్సిటీల మధ్య ప్రపంచస్థాయి విద్యా భాగస్వామ్యం జరిగేలా ఒప్పందాలు కుదిరాయి. వీసీ ప్రొఫెసర్ టి.కిషన్‌కుమార్‌రెడ్డి, రిజిస్ట్రార్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావుతో కూడిన బృందం ఈనెల 13న జర్మనీ పర్యటనకు వెళ్లగా సోమవారం తిరిగి రానున్నారు. పలు అంశాలపై ఒప్పందం చేసుకునేందుకు వర్సిటీ అధికారులు అక్కడి విశ్వవిద్యాలయాలను సందర్శించారు. ఇరు వర్సిటీల మధ్య విద్యార్థులకు ప్రయోజనం చేకూర్చే మరిన్ని అంశాలపై చర్చ జరిగినట్లు వర్సిటీ అధికారులు వివరించారు. పారిశ్రామిక సహకారంలో భాగంగా మెర్సిడెస్ బెంజ్ పరిశ్రమను కూడా సందర్శించారు. సందర్శనలో భాగంగా వర్సిటీల ప్రతినిధులు పలు ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. జర్మనీ రాయుట్లింగెన్ యూనివర్సిటీతో ఇంటిగ్రేటెడ్ ఇంటర్నేషనల్ బీటెక్ అండ్ ఎంటెక్, యూనివర్సిటీ ఆఫ్ కాసెల్‌తో డబుల్ డిగ్రీ మాస్టర్ ప్రోగ్రామ్ (డీడీఎంపీ) కోర్సుల నిర్వహణకు జేఎన్‌టీయూతో గతనెల 6న ఒప్పందం చేసుకున్న విషయం తెలిసిందే. ఆయా యూనివర్సిటీల్లో సదుపాయాలు, కోర్సుల అనంతరం విద్యార్థులకు లభించే అవకాశాలపై సమీక్షించారు. రెండు జర్మనీ ఎంవోయూ కోర్సుల్లో 2025-26 విద్యా సంవత్సరానికి ప్రవేశాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.

## ప్రపంచ స్థాయి విద్యావకాశాలకు జేఎన్టీయూహెచ్ ప్రతినిధుల జర్మనీ పర్యటన



www.jntuh.ac.in https://globalprograms.in

## జేవెన్ సికింద్రియర్‌లో బ్రాంచ్ మార్పు




## జేఎన్‌టీయూ.. జర్మనీ మధ్య విద్యా భాగస్వామ్యం



జర్మనీలో ఒప్పందం చేసుకున్న వర్సిటీల ప్రతినిధులతో జేఎన్‌టీయూ వీసీ టీకేకే రెడ్డి, రిజిస్ట్రార్ కేవీఆర్

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూ, జర్మనీ వర్సిటీల మధ్య ప్రపంచస్థాయి విద్యా భాగస్వామ్యం జరిగేలా ఒప్పందాలు కుదిరాయి. వీసీ ప్రొఫెసర్ టి.కిషన్‌కుమార్‌రెడ్డి, రిజిస్ట్రార్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావుతో కూడిన బృందం ఈనెల 13న జర్మనీ పర్యటనకు వెళ్లగా సోమవారం తిరిగి రానున్నారు. పలు అంశాలపై ఒప్పందం చేసుకునేందుకు వర్సిటీ అధికారులు అక్కడి విశ్వవిద్యాలయాలను సందర్శించారు. ఇరు వర్సిటీల మధ్య విద్యార్థులకు ప్రయోజనం చేకూర్చే మరిన్ని అంశాలపై చర్చ జరిగినట్లు వర్సిటీ అధికారులు వివరించారు. పారిశ్రామిక సహకారంలో భాగంగా మెర్సిడెస్ బెంజ్ పరిశ్రమను కూడా సందర్శించారు. సందర్శనలో భాగంగా వర్సిటీల ప్రతినిధులు పలు ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. జర్మనీ రాయుట్లింగెన్ యూనివర్సిటీతో ఇంటిగ్రేటెడ్ ఇంటర్నేషనల్ బీటెక్ అండ్ ఎంటెక్, యూనివర్సిటీ ఆఫ్ కాసెల్‌తో డబుల్ డిగ్రీ మాస్టర్ ప్రోగ్రామ్ (డీడీఎంపీ) కోర్సుల నిర్వహణకు జేఎన్‌టీయూతో గతనెల 6న ఒప్పందం చేసుకున్న విషయం తెలిసిందే. ఆయా యూనివర్సిటీల్లో సదుపాయాలు, కోర్సుల అనంతరం విద్యార్థులకు లభించే అవకాశాలపై సమీక్షించారు. రెండు జర్మనీ ఎంవోయూ కోర్సుల్లో 2025-26 విద్యా సంవత్సరానికి ప్రవేశాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.


## జర్మనీలో జేఎన్‌టీయూహెచ్ ప్రతినిధుల పర్యటన

బాలానగర్: ప్రపంచస్థాయి విద్యా భాగస్వామ్యాలను బలపరిచే లక్ష్యంతో జర్మనీలోని ప్రముఖ విశ్వవిద్యాలయాలను జేఎన్‌టీయూహెచ్ ప్రతినిధి బృందం సందర్శించింది. ఈ పర్యటనలో వీసీ ప్రొఫెసర్ టి. కిషన్‌కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాలెడ్జ్ ఫౌండేషన్ రాయుట్లింగెన్, యూనివర్సిటీ ఆఫ్ కాసెల్‌తో ఒప్పందాలు జరిగాయి. డబుల్ డిగ్రీ మాస్టర్స్ ప్రోగ్రామ్, విద్యార్థుల మార్పిడి, సంయుక్త పరిశోధన తదితర అంశాలపై సహకారానికి అంగీకారం కుదిరింది. ఈ సందర్భంగా ఆఖెన్, స్టైన్‌బీస్, రాయిట్లింగెన్ తదితర విశ్వవిద్యాలయాల శాస్త్రవేత్తలతో అకడమిక్ చర్చలు జరిపారు. అనంతరం మెర్సిడెస్ బెంజ్ పరిశ్రమను కూడా వారు సందర్శించారు. అధ్యాపక శిక్షణ, పాఠ్య ప్రణాళికల్లో నూతనత్వం అనే అంశాలపై చర్చించారు. జేఎన్‌టీయూ ప్రతినిధులు సోమవారం హైదరాబాద్‌కు తిరిగి రానున్నారు.